

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 2, నవంబర్ 2025 పేజీలు 4

## దూకుడు పెంచిన

నవీన్ యాదవ్‌ని గెలిపించండి..
ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం..

# వర్షాయాదవ్



హైదరాబాద్/జూబ్లీహిల్స్,
(నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 2:

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలను ఆత్మీయంగా పలుకరిస్తూ, ప్రతి ఓటరును స్వయంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా వర్షా యాదవ్ మాట్లాడుతూ.. "ప్రజల ఆశయాల సాధనకే నవీన్ యాదవ్ పోరాటమని.. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ప్రజా నాయకుడు అని వర్ష యాదవ్ అన్నారు. ఈసారి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలని మనమంతా చేతిగుర్తుకు ఓటు వేసి గెలిపిద్దాం" అని పిలుపునిచ్చారు. ప్రచారానికి స్థానిక మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.



నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ రహమత్ నగర్‌లో వర్షాయాదవ్ ప్రచార దృశ్యాలు.. 2

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం..

### బోరబండ డివిజన్‌లో ఉత్సాహంగా ఝాన్సీరెడ్డి ఇంటింటి ప్రచారం..



హైదరాబాద్, జూబ్లీహిల్స్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-నవంబర్ 1:

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం బోరబండా పరిధిలోని యూసుఫ్ గూడ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. నవీన్ యాదవ్‌తో స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్థానిక కాంగ్రెస్ మిగతా 2లో..







## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి)



నాయకులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రజల గెలుపు అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందనీ. అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే ప్రతి ఓటరు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ యువ నాయకుడు. ప్రజల మనసు అర్థం చేసుకున్న నాయకుడు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి. కాంగ్రెస్ పట్ల ప్రజల విశ్వాసం పెరుగుతోందని. ఆ విశ్వాసాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేస్తే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఖచ్చితంగా ఎగురుతుందఅన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, జూబ్లీహిల్స్ వాసులు పాల్గొన్నారు.

---





## నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ రహమత్ నగర్‌లో
# వర్షాయాదవ్ ప్రచార దృశ్యాలు..






# దత్తత అనేది చట్ట బద్ధంగ ఉండాలి





## జిల్లా ఐ.సీ.డీ.ఎస్ అధికారులు

**వేములపల్లి నవంబర్01(ఫోకస్ న్యూస్)**

దత్తత అనేది చట్టభద్ధంగ ఉండాలని జిల్లా ఐ.సీ.డీ.ఎస్ అధికారులు అన్నారు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామంలోని ఒక మహిలకు ఈ మధ్యకాలంలో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది.ఆమెకు ఇంతకు ముందే ఇద్దరు కూతు-ర్లు ఉండగా మూడో సంతానం కూడా ఆడ బిడ్డేనే కనడంతో వారు ఆ బిడ్డను ఎవరికైన ఇవ్వాలి అని ఆలోచనలో ఉండగ ఆచిన్న పాపా రెండు రోజులుగా వేరే కారణాలతో కనపడక పొగ ఎవరికైనా ఇచ్చారా అనే అనుమానంతో ఆనోటా,ఈ నోటా పడి అధికారుల దృష్టికి చేరింది. విషయం తెలుసుకున్న అధికారులు శనివారం ఉదయం ఆకుటుంబం చెంతకు స్థానిక పోలీస్ వారితో సహా వెళ్ళి ఎంక్వయిరీ చేయగా చిన్న పాపతో తల్లి కూడా ఇంట్లోనే ఉన్నట్టు ఎక్కడికి పోలేదు అని కుటుంబ సభ్యులు అధికారులకు తెలిపారు.

అధికారులకు కూడా చిన్న పాపతో సహా తల్లికూడ ఇంట్లో ఉన్నట్టు నిర్ధారణ చేసుకున్నారు. అధికారులు,పోలీస్ వారు కుటుంబానికి కౌన్సిలింగ్ ఇస్తూ చిన్న పిల్లలను ఆడ అయినా మగ అయినా అమ్మడం కానీ కొనడం కానీ చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఒకవేల పిల్లలు వద్దు అనుకుంటే ఐ.సీ.డీ.ఎస్ అధికారులకు అందిస్తే ప్రభుత్వమే ఆలనా పాలన చూసుకుంటుందని అన్నారు.

వేరే ఎవరికైనా ఇవ్వాలనుకుంటే చట్ట బద్దంగ అధికారుల మధ్యలో ఇవ్వడం చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీ.పీ.డీ.ఓ చంద్రకళ,వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు,విమెన్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి రమని, విమెన్ చైల్డ్ వెల్ఫేర్ లీగల్ అధికారి వెంకన్న,సూపర్వైజర్ రజిని పాల్గొన్నారు



## నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి విజ్ఞప్తి చేసిన జాజుల లింగం గౌడ్

**ఫోకస్ న్యూస్ నవంబర్ 01 నల్గొండ**

త్వరలో నియామకం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వాలని కోరుతూ శనివారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జెండాలు మోసేది జిందాబాద్ లు కొట్టేది బ్యానర్లు కట్టేది మొత్తం బీసీ కులాలకు చెందిన వారేనని, కానీ పదవులు అనుభవించేది మాత్రం వేరే సామాజిక వర్గానికి చెందిన వారని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్న లేకున్నా ఏ పదవి ఆశించకుండా పార్టీలోనే కష్టకాలంలో ఉన్నటువంటి బీసీకి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.నల్గొండ ఎంపీ, ఎమ్మెల్యేలలో కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి లేరని అన్నారు.



## 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిన నాయకులు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 01**

ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్స్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మే-రకు నిర్వహిస్తున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమంలో భాగంగా పెద్దవంగర మండలం నుంచి శనివారం భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

ఈ సందర్భంగా నాయకులు సైదులు, సిద్దు, శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ లాంటిదని" తీవ్రంగా ఖండించారు. న్యాయ వ్యవస్థ గౌరవం, స్వాతంత్ర్యం కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, దాడికి పాల్పడిన నిందితుడిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు.

"సమాజంలోని అణగారిన వర్గాల న్యాయపరమైన హక్కులను కాపాడటమే మా ఉద్యమ లక్ష్యం. న్యాయ వ్యవస్థపై దాడి అంటే ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్టే. అందుకే ఈ నిరసనలో భాగంగా హైదరాబాద్ వెళ్లి ఐక్యత చాటుతున్నాం" అని తెలిపారు.

మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరుగుతున్న ఈ ఛలో హైదరాబాద్ కార్యక్రమం కేవలం నిరసన మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం సాగుతున్న పోరాటానికి ప్రతీక అని చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలపై ప్రజలందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ఐలయ్య, యాకయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూడైస్‌లో వివరాలను పక్కాగా నమోదు చేయాలి



## మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 01**

యూడైస్ పోర్టల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల పూర్తి సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ సూచించారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూడైస్‌లో నమోదు చేసిన సమాచారం ఆధారంగానే పాఠశాలలకు సౌకర్యాలు, ఉపాధ్యాయ పోస్టులు, నిధుల కేటాయింపులు జరుగుతాయి. కాబట్టి ప్రతి పాఠశాల తమ వివరాలను పూర్తిగా, సక్రమంగా, పారదర్శకంగా నమోదు చేయాలి" అని సూచించారు. వివరాల నమోదు క్రమంలో చిన్న పొరపాటు జరిగినా భవిష్యత్తులో పాఠశాలకు నష్టమే కలుగుతుందని హెచ్చరించారు.

సమావేశంలో రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ, సంతోష్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంలకు యూడైస్ పోర్టల్‌లో డేటా నమోదు విధానం, ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌డేట్ చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. పాఠశాలల స్థిరాస్తి, భవనాలు, తరగతి గదులు, తాగునీరు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్, ప్రహారీ గోడ, విద్యుత్ సౌకర్యాలు, నిధుల వినియోగం వంటి ప్రతి అంశాన్ని స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.

పాఠశాలలు విద్యా నాణ్యత పెంపుకు మాత్రమే కాకుండా భౌతిక సదుపాయాల సమీక్షకూ యూడైస్ డేటా ఆధారమవుతుంది. అందుకే ప్రధానోపాధ్యాయులు ఈ పనిని అత్యంత బాధ్యతతో నిర్వర్తించాలి. యూడైస్ వివరాలు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి పునాది అవుతాయన్నారు.

ప్రతి పాఠశాల ప్రగతికి, నిధుల మంజూరుకు యూడైస్ ఒక ప్రధాన సాధనం. కాబట్టి ప్రధానోపాధ్యాయులు తగిన శ్రద్ధతో, నిష్పక్షపాతంగా అన్ని వివరాలు నమోదు చేయాలని చెప్పారు. పాఠశాలల ప్రస్తుత స్థితి, వసతులు, బలహీనతలను ఈ డేటా ద్వారా గుర్తించి సర్కారు తదనుగుణంగా చర్యలు చేపడుతుందని వివరించారు.

ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కళాధర్, శేషవల్లి, ఐలయ్య, సతీష్, బీమా నాయక్, యాకయ్య, లక్ష్మయ్య, రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలరాజు, వాణి, మహబుబి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్‌కు బీఆర్ఎస్ నాయకుల సన్మానం

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 01**



మండల పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పూలగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కనుకుంట్ల వెంకన్న, వేముల రఘు, గుగులోత్ పటేల్ నాయక్, ఆరుట్ల వెంకట్ రెడ్డి, ఎర్ర వెంకన్న, ఆంగోత్ శంకర్, అనపురం రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మిర్యాలగూడ నవంబర్ 01(ఫోకస్ న్యూస్)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్ల అధ్యక్షతన పార్టీ కార్యాలయం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు 5 లక్షల మంది హాజర్ అయ్యేలా ఏర్పాటు చేస్తునమన్నారు. సభ విజయవంతానికి ఈ నెల 19న గద్వాలలో జీపు జాత ప్రారంభిస్తున్నారు. 20న మిర్యాలగూడకు చేరుకుంటున్న సందర్భంగా మేధావులు, విద్యావంతులు,కవులు కళాకారులు,యువకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. పేద ప్రజల సమస్యల పక్షాన నిలబడి పోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు జి రామచంద్రు. బిల్లా కనకయ్య. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్. మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం. జిల్లా యాదగిరి. పోలేపల్లి ఉదయకుమార్. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న. వెంకటరెడ్డి. రంగారెడ్డి పాల్గొన్నారు.

## బాలింతల,గర్భిణీలకు అంగన్వాడీ టీచర్స్ ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి

వేములపల్లి నవంబర్ 01(ఫోకస్ న్యూస్)



దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల వేములపల్లి మండలం అంగన్వాడీ టీచర్లకు సిడిపిఓ ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డీ.డబ్ల్యూ.ఓ కృష్ణవేణి మరియు సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ స్థానిక అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పిస్తూ స్థానికంగా శిశు విక్రయాలు జరగకుండా చూడాలని అన్నారు. అలాగే స్థానికంగా అక్రమ దత్తత ఇవ్వకుండా చూడాలని లీగల్ గా దత్తత ఎలా తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించాలి అని అన్నారు. గ్రామంలో ప్రతి గర్భవతి, బాలింత గృహ సందర్శన చేసి పిల్లలను ఎప్పటికప్పుడు ఫాలోప్ చేయాలని పుటింటికి వెళ్లిన బాలింతలను కూడా ఫోన్ ద్వారా పాప వివరాలు తెలుసుకోవాలన్నారు. స్థానికంగా ఎక్కడ కూడా బాల్యవివాహాలు కూడా జరగకుండా చూడాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిసిపియు లీగల్ అడ్వైజర్ వెంకన్న,కౌన్సిలర్ రమణి,అంగన్వాడి సూపర్వైజర్,పరిమి రజని మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### జిల్లా మహాసభకు భారీగా తరలిరావాలి
### మండల అధ్యక్షుడు అనపురం చంద్రమౌళి గౌడ్ పిలుపు



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 01

కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అనపురం చంద్రమౌళి గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురం గ్రామంలో గీత కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభ కరపత్రాలను రాష్ట్ర సలహాదారు గునిగంటి మోహన్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి గౌడ్ మాట్లాడుతూ.. "గీత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ప్రభుత్వం విఫలమవుతోందని. ఎన్నో ఏళ్లుగా పెన్షన్, బీమా, ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటికీ చర్యలు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్న గీత కార్మిక సంఘం జిల్లా మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరై సంఘ బలం చాటాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ..

గీత కార్మికుల పెన్షన్‌ను రూ. 4,000/- కు పెంచాలని,

సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని,

గీత సొసైటీలకు సభ్యులైన కార్మికుల ఎక్స్‌గ్రేసియా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచాలని,

సహజ మరణం చెందిన గీత కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షల గీతన్న బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే, గీత కార్మికుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం ద్విచక్ర వాహనాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. "గీత కార్మికులు శ్రమజీవులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అస్తిగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎరుకల సమ్మయ్య, బొమ్మెర శ్రీను, బొమ్మెర బిచ్చాలు, యాకయ్య, సోమల్లు, మద్దెల గురువయ్య, వెంకన్న, సత్యనారాయణ, సంపత్, లచ్చయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 01

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని పిడి ఎస్ యు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ రూ. 8,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు దాటిన నేటి వరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం శోచనీయమన్నారు. ఒక్క జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనమని,విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన సొమ్ముతో జూబ్లీహిల్స్ ఎన్నికలకు కోట్లు ఖర్చు పెడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అఖిల్,ఉపాధ్యక్షులు సిద్దు,నాయకులు సాయి సందీప్,ఉదయ్ కిరణ్,బన్నీ,సాయి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 01

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి అని లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య అన్నారు. శనివారం తొర్రూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోఫ్ పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ వంగాల గోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో షుగర్, బిపి పరీక్షలు నిర్వహించి, పేద వృద్ధురాలికి చీరను పంపిణీ చేశారు. గుర్తురులో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 6,10 తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్,ఎగ్జామ్ ప్యాడ్లు, స్కూల్ బ్యాగులు,హన్మకొండలోని సహృదయ హోల్డేజ్ హోమ్ కు బియ్యం నిత్యవసర సరుకులు, రఘు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కోసం లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్, పిఆర్సి తమ్మెర విశ్వేశ్వరరావు , పిజెడ్సి సతీశ్ రెడ్డి,క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం: చింతల నిర్మలారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 1 (నేటి ఫోకస్ న్యూస్):

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆమె, ప్రజలతో మమేకమయ్యారు. "చేతి గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి, నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.